సాక్షి కర్నూలు

బుధవారం । 24 । జూలై । 2024



కుమారస్వామికి పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలంలోని కుమారస్వామి ఉపాలయంలో మంగళవారం ఆలయ అధికారులు, అర్చకులు విశేషక్రతువులు నిర్వహించారు.



మరో ఐదురోజులు చిరు జల్లులు

నంద్యాల(సెంట్రల్): జిల్లాలో మరో ఐదు రోజుల్లో చిరు జల్లులు కురిసే అవకాశమున్నట్లు అనంతపురం జిల్లా రేకులకుంట పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్తలు తెలిపారు.



టీబీ డ్యాం సమాచారం

పూర్తి మట్టం	:1,633 అడుగులు
ప్రస్తుతం	:1,631.5
టీఎంసీల సామర్థ్యం	:105.788
ప్రస్తుతం	:96
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	:87,317
ఔట్‌ఫ్లో (క్యూసెక్కులు)	:15,159

సీతమ్మ పలుకు.. పైసలిస్తేనే మెరుపు!

ఎన్‌డీఏ ప్రభుత్వంలో టీడీపీ, జనసేన భాగస్వామ్య పార్టీలైనప్పటికీ.. కేంద్ర బడ్జెట్‌లో ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఆశించిన ప్రయోజనం లేకపోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పదేళ్ల పాటు బడ్జెట్‌లో ఈ ప్రాంతంపై 'శీత'కన్ను వేస్తున్నా.. తొలిసారి కర్నూలులోని ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌పై కాస్త కరుణ చూపడం ఊరటనిచ్చే అంశం. అయితే ప్రకటన వరకు బాగానే ఉన్నా.. కేటాయింపుల విషయంలో స్పష్టత లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉద్యోగులను, మధ్యతరగతి ప్రజలను ఎప్పటిలానే నిరాశ పర్చిన బడ్జెట్.. ముద్ర రుణాల పెంపు, విద్యార్థులకు రుణాలు తదితర ప్రకటనలతో కొంత ఆకట్టుకునే ప్రయత్నం చేయడం గమనార్హం.

– సాక్షి ప్రతినిధి కర్నూలు

ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధికి బడ్జెట్‌లో కేటాయింపులు

- విద్యుత్, రోడ్లు, రైల్వే, నీటి అవసరాలు తీరుస్తామని ప్రకటన
- మౌలిక వసతులు మెరుగుపడితే ఊపందుకోనున్న పరిశ్రమల నిర్మాణం
- పరిశ్రమల ఏర్పాటుతో స్థానికులకు 75శాతం ఉద్యోగాలు
- ముద్ర లోన్లు రూ.10లక్షల నుంచి రూ.20లక్షలకు పెంపు
- స్వదేశీ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు రూ.10లక్షల వరకూ రుణం

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో మంగళవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో కర్నూలు జిల్లాకు కొంత మేలు జరిగేలా హామీలు గుప్పించారు. హైదరాబాద్–బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా నోడ్ పాయింట్‌గా ఉన్న ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్(ఓహెచ్‌ఎం)కు నీరు, రోడ్లు, విద్యుత్, హైవే, రైల్వే లైన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. నిజానికి ఈ నోడ్‌పాయింట్‌ను 2020 ఆగస్టు 20న గుర్తించింది. ప్రకటన తర్వాత కేంద్రం ఎప్పుడూ దీని అభివృద్ధిని పట్టించుకోలేదు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దీనికి నీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యాల కోసం నిధులు కేటాయించింది. రూ.428కోట్లతో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి నీరు అందించేందుకు పైపులైన్ పనులు చేపట్టారు. ఫేస్–1లో 288 కోట్లతో పనులు ప్రారంభించగా 80శాతం పూర్తయ్యాయి. చెన్నై–హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి లింక్‌రోడ్డు, అంతర్గత రోడ్డు పనులు కూడా చేపట్టారు.

ఫేస్–1 కోసం రూ.1,800కోట్లు కేటాయింపు

ఓహెచ్‌ఎంలో ఫేజ్–1లో మౌలిక సదుపాయల కల్పనకు ఇప్పటికే గత రాష్ట్ర ప్రభుత్వం రూ.1,800కోట్లు కేటాయించింది. దీంతో 2,600 ఎకరాల్లో డ్రైనేజీ, పవర్, నీరు, రోడ్లు అంతర్గతంగా అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం 10,900 ఎకాలు అభివృద్ధి చేయాలంటే కనీసం రూ.10వేల కోట్లు ఖర్చవుతుంది. ఇదంతా కూడా ఇండస్ట్రియల్ కారిడార్‌లో అంతర్గత అభివృద్ధే. ఇది కాకుండా విద్యుత్, రైల్వే, హైవే, కారిడార్ బయట రోడ్ల కోసం మరిన్ని నిధులు అవసరమవుతాయి. ఈ నిధులను కేంద్రం భరించాల్సి ఉంది. కేంద్రం పూర్తి స్థాయిలో మౌలిక వసతుల కల్పనలో ప్రధానమైన నీరు, రోడ్లు, విద్యుత్, రైల్వేలైన్లు, హైవేలను పూర్తి చేస్తామని చెప్పారు. ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో పని చేసే కార్మికుల నివాసానికి డార్మిటరీ తరహా అద్దె ఇళ్లను ఏర్పాటు చేయనుంది. అయితే వీటన్నింటికీ నిధుల కేటాయింపు జరగకపోవడం గమనార్హం.

ఇతర రంగాలకూ చేయూత



ముద్ర రుణాలను రూ.10లక్షల నుంచి రూ.20లక్షలకు పెంచారు. ఎంఎస్‌ఎంఈల అభివృద్ధికి క్రెడిట్ గ్యారెంటీ స్కీం కింద టర్మ్‌లోన్లు ఇస్తామన్నారు. సెల్ఫ్ గ్యారెంటీ ఫండ్ కింద మరో రూ.వందకోట్లు కేటాయించారు. జిల్లాలో 1766 ఎంఎస్‌ఎంఈలు ఉన్నా యి. ఈ ప్రోత్సాహంతో మరిన్ని సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి.

- విద్యార్థులకు రూ.10లక్షల వరకూ విద్యారుణం అందించనున్నారు. అయితే వీరు స్వదేశీ విద్యాసంస్థల్లో మాత్రమే చదవాలి.
- గ్రామీణ ప్రాంత అభివృద్ధికి రూ.2.66లక్షల కోట్లు కేటాయించారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాలకు మేలు జరగనుంది.



ఓర్వకల్లు పారిశ్రామిక వాడలోని ఫ్యాక్టరీ

క్యాన్సర్ వైద్యానికి దన్ను



క్యాన్సర్ వైద్యంలో వినియోగించే మందులు, వైద్య పరికరాలకు కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు ఇచ్చింది. అలాగే 3 రకాల క్యాన్సర్ మందులపై కూడా కస్టమ్స్ డ్యూటీ తొలగించింది. దీంతో సామాన్యులకు భారమైన క్యాన్సర్ వైద్యం, మందులు ధరల తగ్గే అవకాశం ఉంది. కర్నూలులో స్టేట్ క్యాన్సర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటైంది. ఇక్కడ వైద్యం, మందుల కోసం వచ్చే రోగులకు, ఇన్‌స్టిట్యూట్‌కు మేలు జరగనుంది.

ప్రత్యేక ప్యాకేజీ అంశంలో అన్యాయమే..

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం 'సీమ', ఉత్తరాంధ్రలోని వెనుకబడిన 7 జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని చట్టంలో పొందుపరిచారు. ఈ లెక్కన రూ.22,400కోట్లను 2014–19 కాలంలో కేంద్రం కేటాయించాలి. అయితే బుందేల్ ఖండ్ స్థానంలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ పేరుతో ఈ ప్రాంతాలకు అన్యాయం చేసింది. ఒక్కో జిల్లాకు రూ.50కోట్లు చొప్పున ఏటా రూ.350 కోట్లు ఆ ఐదేళ్లు కేటాయించింది. ఇప్పుడు వెనుకబడిన 7 జిల్లాలకు ఆ నిధులను తిరిగి కొనసాగించనున్నారు. అంటే కర్నూలు జిల్లాకు రూ.50కోట్ల నిధులు మాత్రమే అందనున్నాయి.

మౌలిక వసతులు మెరుగుపడితే పారిశ్రామికాభివృద్ధి

- కేంద్రం ఇండస్ట్రియల్ హబ్‌లో మౌలిక వసతులు కల్పిస్తే పారిశ్రామిక అభివృద్ధికి మరింత మేలు జరగనుంది.
- పరిశ్రమలశాఖ మంత్రిగా టీజీ భరత్ ఉన్నారు. కాబట్టి రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలను అత్యంత అనువైన ఓర్వకల్లుకు తరలిస్తే జిల్లా అభివృద్ధిబాట పడుతుంది.
- ఓహెచ్‌ఎం సమీపంలోనే ఎయిర్‌పోర్టు, జాతీయ రహదారి 298 కిలోమీటర్ల దూరంలోనే కృష్ణపట్నం పోర్టు ఉంది. రవాణాకు ఎలాంటి ఇబ్బంది లేదు.
- హైదరాబాద్‌లో భూమి సమస్య, ట్రాఫిక్ తీవ్రంగా ఉంది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటైతే ఎయిర్ పోర్టు నుంచి పరిశ్రమకు పది నిమిషాల్లో చేరుకోవచ్చు.
- కాబట్టి కేంద్రం ప్రకటించినట్లు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే దరఖాస్తు చేసుకున్న పరిశ్రమలన్నీ ఏర్పాటవుతాయి.
- పైగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం స్థానికులకు 75శాతం ఉద్యోగాలు ఇవ్వాలని చట్టాన్ని చేశారు.
- కాబట్టి ఎన్ని పరిశ్రమలు ఏర్పాటైనా ప్రతీ వెయ్యి ఉద్యోగాల్లో 750 కర్నూలు జిల్లావాసులకే అందనున్నాయి.
- ఇండస్ట్రియల్ కారిడార్ పూర్తిస్థాయిలో అభివృద్ధి అయితే నంద్యాల, కర్నూలు జిల్లాల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది.
- ముఖ్యంగా ఫార్మారంగం అభివృద్ధికి హైదరాబాద్, వైజాగ్ కంటే అత్యంత అనువైన వాతావరణం ఇక్కడ ఉంది.



నిధుల విడుదలపై స్పష్టత కరువు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుంది. 2007–08 నుంచి 2014–15 వరకు అప్పటి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టడం వల్ల గ్రామీణ, అర్బన్ స్థానిక సంస్థలకు నిధులు విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉంది. జిల్లాలో పారిశ్రామిక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. అయితే ఏపీ అభివృద్ధికి కేటాయింపులు చేశారు కానీ, నిధుల విడుదలపై స్పష్టత ఇవ్వకపోవడం శోచనీయం.

– గుర్రం జయపాల్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సలహాదారు, రిటైర్డు జెడ్పీ సీఈఓ.

అమలు చేస్తేనే భవిష్యత్తు



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ బాగుంది. ట్యాక్స్ పేయర్స్‌కు కొంత ఊరట కలిగించారు. ముద్ర లోన్ పరిమితిని రూ.10 నుంచి రూ.20 లక్షలు పెంచడంతో చిన్న పరిశ్రమల నిర్వహణకు మరింత ఊతం ఇచ్చినట్లయింది. వెనక బడిన రాయలసీమ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ నిధులు ఇస్తున్నట్లు ప్రకటించడం ప్రశంసనీయం. బడ్జెట్ ప్రకటన ఎప్పటికైనా బాగుంటుంది. నిధుల విడుదల జరిగి కార్యాచరణలోకి వచ్చినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది.

– శ్రీనివాసులు నాయుడు, విశ్రాంత ప్రిన్సిపాల్, కర్నూలు

బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇవ్వాలి



వెనుకబడినరాయలసీమ జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి. కేంద్ర బడ్జెట్‌లో మంత్రి వెనుకబడిన రాయలసీమ జిల్లాలను ఆదుకుంటామని చెప్పినా స్పష్టత ఇవ్వలేదు. ఎంత ఇస్తారు, ఏ తరహాలో కేటాయింపులు జరుగుతాయనే విషయం చెప్పకపోవడం శోచనీయం.మోసం చేయడానికి ప్రకటనలతో సరిపెడితే ప్రజలు తిరగబడతారు.

– బి.గిడ్డయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి

ఉద్యోగులకు నిరాశే

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ఉద్యోగులను, మధ్యతరగతి ప్రజలను నిరాశపర్చింది. గత పది సంవత్సరాలుగా ఆదాయ పన్ను మినహాయింపు రూ.2.5 లక్షలకే పరిమితమైంది. ఒకవైపు రూ.8 లక్షల లోపు ఆదాయం కల వారిని ఆర్థికంగా వెనుకబడిన వారిగానే పరిగణిస్తూ మరోవైపు రూ.3 లక్షల ఆదాయం దాటిన వారి నుంచి పన్ను వసూలు చేయడం దుర్మార్గమైన చర్య. ఉద్యోగులు, మధ్య తరగతి ప్రజల నుంచి ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆ ఆదాయాన్ని కార్పొరేట్ సంస్థలకు, సన్నిహిత పెద్దలకు దోచిపెడుతోంది.

– ఎస్.గోకారి, టి.కె.జనార్దన్, ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

టీడీపీ, జనసేన కళ్లు తెరవాలి



బడ్జెట్‌ను చూసిన తరువాతైనా ఏపీకి జరిగిన అన్యాయంపై టీడీపీ, జనసేన నేతలు కళ్లు తెరవాలి. కేంద్ర బడ్జెట్‌లో మాటల్లో చూపిన శ్రద్ధ కేటాయింపుల్లో లేదు. ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పాటులో భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ, జనసేనలతో రాష్ట్రానికి మేలు జరుగుతుందని ఆశిస్తే మొదటి బడ్జెట్‌లోనే తీవ్ర అన్యాయం జరిగింది. అమరావతికి రూ.15 వేల కోట్లను వివిధ గ్రాంట్ల నుంచి అప్పుగా ఇప్పిస్తామని చెప్పడం హాస్యాస్పదం. ఇప్పటికే ఆర్థిక ఊబిలో కూరుకుపోయిన ఏపీకి మళ్లీ ఆర్థిక ఇబ్బందులు తప్పేలాలేవు.

– డి.గౌస్‌దేశాయ్, సీపీఎం జిల్లా కార్యదర్శి

పారిశ్రామిక వాడలో ఇప్పటికే 23 కంపెనీల ఏర్పాటుకు దరఖాస్తు

ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ కోసం 11 గ్రామాల పరిధిలో 10,900 ఎకరాల భూమిని ఏపీఐఐసీ సేకరించింది. ఇందులో 413.19 ఎకరాల్లో రూ.2,938కోట్లతో జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటైంది. త్వరలోనే ప్రారంభం కానుంది. ప్రత్యక్షంగా 1060 ఉద్యోగాలు, పరోక్షంగా మరో 3వేల ఉద్యోగాలు రానున్నాయి. దీంతో పాటు గుట్టపాడు క్లస్టర్‌లో మరో 4,900 ఎకరాలు సేకరించింది. ఇందులో సిగాచీ ఇండస్ట్రీస్, ఆర్‌పీఎస్ ఇండస్ట్రీస్‌తో పాటు మారుతి–సుజుకి లాంటి పెద్ద కంపెనీలు ఫార్మా ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసేందుకు భూముల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. అలాగే ప్రైమోపాలీ ప్యాక్(ప్లాస్టిక్ ఇండస్ట్రీ), బ్లాక్‌హ్యాక్, ఎక్సైల్ ఇమ్యూన్ లాజిక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్(వెటర్నరీ ఫార్మా) భారీ ఆక్సిజన్ తయారీ ప్లాంట్‌తో పాటు మరో 18 బడా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి.



న్యూస్‌రీల్

ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి



ఏ గోకులపాడు సచివాలయంలో పరిశీలిస్తున్న డీఎల్‌డీఓ బాల క్రిష్టారెడ్డి

కర్నూలు(అర్బన్): ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌డీఓ బాల క్రిష్టారెడ్డి సూచించారు. జిల్లాలోని 111 గ్రామ సచివాలయాల్లో మంగళవారం నుంచి ఆధార్ క్యాంపులు ప్రారంభమయ్యాయి. ఏ.గోకులపాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన క్యాంపును ఆయన పరిశీలించారు. ఈ సందర్భగా డీఎల్‌డీఓ మాట్లాడుతూ క్యాంపులు ఐదు రోజుల పాటు కొనసాగుతాయన్నారు. 5 ఏళ్లలోపు చిన్నారులకు కొత్తగా ఆధార్ నమోదు, 5 – 7 ఏళ్ల మధ్య ఉన్న వారికి బయోమెట్రిక్ అప్‌డేషన్, 15–17 ఏళ్ల వారికి బయోమెట్రిక్ అప్‌డేషన్‌తోపాటు డెమో గ్రాఫిక్ మార్పులు (చిరునామా, వయస్సు, పుట్టిన తేది) చేసుకునే అవకాశం ఉందన్నారు. 18 ఏళ్ల వారు కూడా తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేషన్ చేసుకోవాలన్నారు. 2010 నుంచి 2016 వరకు డాక్యుమెంటేషన్ అప్‌డేషన్ చేయని వారు చేయించుకోవాలన్నారు.

పక్కాగా రోడ్ల నాణ్యత

- పీఆర్ క్వాలిటీ కంట్రోల్ డీఈఈ వీ రవీంద్రారెడ్డి

కర్నూలు(అర్బన్): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో వేసిన సీసీ రోడ్లలో నాణ్యతను పూర్తి స్థాయిలో పరిశీలిస్తున్నట్లు పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ కర్నూలు సబ్ డివిజన్ డీఈ ఈ వీ రవీంద్రారెడ్డి చెప్పారు.మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో మొత్తం రూ.18.42 కోట్లతో 398 పనులు చేపట్టగా మెజారిటీ పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. రూ.2.72 కోట్ల వ్యయంతో చేపట్టిన 73 పనుల నాణ్యతను పరిశీలించామన్నారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన రోడ్ల పనులకు కొలతలు నిబంధనల మేర కు ఉన్నాయని, స్ట్రెంగ్తనింగ్‌లో 75 నుంచి 85 శాతం ఉన్నందున రూ.4.83 లక్షల రికవరీ చేసేందుకు నివేదికలు రూపొందించామన్నారు.

స్త్రీనిధి రుణ పరిమితి పెంపు

కర్నూలు(అగ్రికల్చర్): డీఆర్‌డీఏలో భాగంగా అమలులోని స్త్రీ నిధి రుణ పరిమితి పెరిగింది. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు 5గురు గరిష్టంగా రూ.2.50 లక్షల వరకు రుణం తీసుకునే సదుపాయం ఉంది. గత వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి గ్రూపులో 10 మంది ఉంటే ఒక్కొక్కరు రూ.50 వేల ప్రకారం రూ.5 లక్షల వరకు రుణం పొందే అవకాశం కల్పించింది. వ్యక్తిగతంగా రూ.50 వేల వరకు స్త్రీ నిధి రుణం పొందే అవకాశం ఉండగా.. దీనిని రూ.లక్ష వరకు పెంచింది. కానీ ఎన్నికల కోడ్ వల్ల అమలు సాధ్యం కాలేదు. 2024–25 సంవత్సరం ఫిబ్రవరిలో పెంచిన రుణపరిమితి మేరకు ప్రస్తుతం రుణాలు అందించనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.127 కోట్ల స్త్రీ నిధి రుణాలు పంపిణీ చేయాలనేది లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.22 కోట్లు పంపిణీ చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ సలీమ్ బాషా తెలిపారు. స్త్రీనిధి బకాయిలు పేరుకుపోవడంతో ఆదోని, మంత్రాలయం, తుగ్గలి, కల్లూరు, కృష్ణగిరి మండలాల్లో పొదుపు మహిళలు రుణాలు పొందే అర్హత కోల్పోయారన్నారు.

వికలాంగుల హాస్టల్‌లో ప్రవేశం పొందండి

కర్నూలు(అర్బన్): నగరంలోని సీ క్యాంప్ సమీపంలో (సీ/డీ–11) ఉన్న ప్రభుత్వ శారీరక వికలాంగుల హాస్టల్‌లో అర్హత కలిగిన కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన విద్యార్థులు ప్రవేశం పొందాలని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిస్‌ఫాతిమా మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 2024–25 విద్యా సంవత్సరానికి 100 సీట్లు ఉన్నాయన్నారు. 3వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, పీజీ తదితర కోర్సులు చదువుతున్న శారీరక వికలాంగులు అర్హులన్నారు. స్టడీ, సదరం సర్టిఫికెట్స్, ఆధార్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, 3 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, తల్లిదండ్రుల అంగీకార పత్రం, బ్యాంకు అకౌంట్ మొదటి పేజీ జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్: 08518–277864లో సంప్రదించాలన్నారు.

పంచాయతీ కార్యదర్శికి మెమో

కర్నూలు (అర్బన్): ఆదోని డివిజన్‌లోని నాగనాతనహళ్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌కు మెమో జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజు నాయుడు మంగళవారం తెలిపారు. ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఇటీవల గ్రామాన్ని సందర్శించిన సందర్భంలో గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం అధికంగా ఉండటం వల్ల అతనిపై చర్యలు తీసుకోవాలని సూచించారన్నారు. ఈ నేపథ్యంలోనే పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ చేశామన్నారు.

మారనున్న గ్రామ పంచాయతీ గ్రేడ్లు?

- జనాభా, ఆదాయ వివరాలను కోరిన సీపీఆర్

కర్నూలు(అర్బన్): జిల్లాలోని గ్రామ పంచాయతీల గ్రేడ్లు మారనున్నాయా అనే ప్రశ్నకు అవుననే సమాధానం వినిపిస్తోంది. అన్ని గ్రామ పంచాయతీల్లో 2011 జనాభా, మూడేళ్లుగా ఆయా గ్రామ పంచాయతీలకు వస్తున్న తలసరి ఆదాయ వివరాలను పంపాలని పంచాయతీరాజ్ కమిషనరేట్ కోరింది. ఈ నేపథ్యంలోనే గ్రామ పంచాయతీ గ్రేడ్లలో కదలిక రానుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జిల్లాలో మొత్తం 484 గ్రామ పంచాయతీలు ఉండగా.. ఇందులో ఏడాదికి రూ.5 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న 19 గ్రామ పంచాయతీలు గ్రేడ్ –1గా ఉన్నాయి. రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల్లోపు ఆదాయం ఉన్న 13 గ్రామ పంచాయతీలు గ్రేడ్ –2 గా ఉన్నాయి. రూ.1 లక్ష నుంచి రూ.3 లక్షల్లోపు ఆదాయం ఉన్న 92 గ్రామ పంచాయతీలు గ్రేడ్ –3గా ఉండగా, రూ.1లక్ష కంటే తక్కువ ఆదాయం ఉన్న 360 పంచాయతీలు గ్రేడ్ –4గా ఉన్నాయి. అయితే ... పలు గ్రామ పంచాయతీలకు ఆదాయం ఎక్కువగానే ఉన్నా, గ్రేడ్లలో వ్యత్యాసం ఉంది. పైగా ప్రస్తుతం కొనసాగుతున్న గ్రేడ్లు రెండు దశాబ్దాల క్రితం ఉన్న ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించారు. ప్రస్తుతం మున్సిపాలిటీల సమీపంలో ఉన్న పలు గ్రామ పంచాయతీల్లో వివిధ రూపాల్లో ఆదాయ వనరులు పెరిగాయి. స్థానిక వనరులను సమకూర్చుకోవడం, ఇతరత్రా ఆదాయాల ద్వారా ఆయా గ్రామ పంచాయతీలకు ఆదాయం పెరుగుతున్నా, గ్రేడ్లలో వెనుకబడి ఉన్నాయి. అలాగే గ్రేడ్ల వారీగా పంచాయతీ కార్యదర్శుల నియామకాల్లో కూడా వ్యత్యాసాలున్నాయి. కొందరు పనిభారం తగ్గించుకునేందుకు తక్కువ గ్రేడ్ పంచాయతీల్లో విధులు నిర్వహించడం, మరి కొందరు తక్కువ గ్రేడ్ కార్యదర్శులు ఎక్కువ గ్రేడ్ పంచాయతీల్లో పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సీపీఆర్ నిబంధనల మేరకు జనాభా, తలసరి ఆదాయాలకు అనుగుణంగా పలు గ్రామ పంచాయతీల గ్రేడ్లు మారే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఆయా గ్రామ పంచాయతీల గ్రేడ్లు మారితే పలువురు పంచాయతీ కార్యదర్శులకు స్థాన చలనం కలిగే అవకాశాలున్నాయి. అలాగే ఆదాయాలకు అనుగుణంగా ఆయా గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కూడా అర్హులైన పంచాయతీ కార్యదర్శులను (గ్రేడ్ల వారీగా) నియమించే అవకాశాలు లేకపోలేదు.



జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం

వివరాలను పంపాం

సీపీఆర్ కోరిన నేపథ్యంలోనే జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన వివరాలను పంపాం. ఆయా గ్రామ పంచాయతీల జనాభా, వరుసగా మూడేళ్ల తలసరి ఆదాయ వివరాలను అందులో పొందుపరిచాం.

–టి.నాగరాజునాయుడు, జిల్లా పంచాయతీ అధికారి

కౌతాళానికి ఎల్‌ఎల్‌సీ నీరు



పూజలు చేస్తున్న ఎల్‌ఎల్‌సీ అధికారులు

కౌతాళం: కర్ణాటకలోని తుంగభద్ర జలాశయం నీరు మంగళవారం సాయంత్రానికి జిల్లాలోని కౌతాళం మండలం ఎల్‌ఎల్‌సీ 250 కి.మీ రాయి వద్దకు చేరుకుంది. దీంతో ఎల్‌ఎల్‌సీ ఈఈ శైలేష్, డీఈ షఫీ ఏఈ రంగస్వామి తదితరులు.. పండితులు కుంటనహల్ మహేష్ స్వామితో ప్రత్యేక పూజలు చేయించారు. కొబ్బరి కాయ కొట్టి, తుంగ భద్ర జలాలకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎల్‌ఎల్‌సీ ఏఈ ఈశ్వర్, సిబ్బంది పీర్‌సాబ్, తిరుమలేష్‌లు ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

కర్నూలు(సెంట్రల్): త్వరలో ప్రారంభం కానున్న యాన్యువల్ సర్వే ఆఫ్ ఇండస్ట్రీస్ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ప్లానింగ్ శాఖ డైరెక్టర్ గోపాల్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన ఆన్‌లైన్ ద్వారా ఏఎస్‌ఓలు, సీపీ ఓ కార్యాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలు, వాటిలో పనిచేస్తున్న సిబ్బంది, వేతనాలు, ఇతర అలవెన్సులతోపా టు మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయిలో నివేదికలను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో సీపీఓ హిమప్రభాకరరాజు పాల్గొన్నారు.

నిఫా వైరస్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధం



నిఫా వైరస్ బ్లాక్ వద్ద వైద్యులతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి

కర్నూలు(హాస్పిటల్): నిఫా వైరస్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో హెచ్‌ఓడీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరే రాష్ట్రంలో నమోదైన నిఫా కేసుల దృష్ట్యా.. ఆసుపత్రిలోని ఐడీ బ్లాక్‌లో ప్రత్యేకంగా ఆరు పడకల విభాగాన్ని కేటాయించినట్లు చెప్పారు. నిఫా వైరస్ పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పల్మనాలజీ, అనస్తీషియా, జనరల్ మెడిసిన్, మైక్రోబయాలజీ ఫ్యాకల్టీతో కూడిన ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు రెడీ చేసుకోవాలని హెచ్‌ఓడీలకు సూచించారు. సీప్యాప్, బైపాప్ మెషీన్‌ల కోసం ఎన్ ఐవీ మాస్కులు, యాంటివైరల్ డ్రగ్స్ రిబావిరిన్, ఫ్లావిపావిర్, అత్యవసర ఔషధాలు, ఆక్సిజన్, ఆక్సిజన్ పోర్ట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. ఆసుపత్రిలో ఇప్పటి వరకు ఎలాంటి నిఫా వైరస్ కేసు నమోదు కాలేదన్నారు. నిఫా వైరస్ నోడల్ అధికారిగా డాక్టర్ కె.విద్యాసాగర్‌ను నియమించామన్నారు. సమావేశంలో హెచ్‌ఓడీలు డాక్టర్ ఇక్బాల్ హుసేన్, డాక్టర్ లక్ష్మీబాయి, డాక్టర్ రామశివనాయక్, నోడల్ అధికారి డాక్టర్ విద్యాసాగర్, అనస్తీషియా ప్రొఫెసర్ డాక్టర్ కొండారెడ్డి, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ బి.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ హేమనళిని, ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, డ్రగ్ స్టోర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శారద పాల్గొన్నారు.

జేసీకి వీడ్కోలు

- ఇన్‌చార్జ్ జేసీగా డీఆర్వో కె.మధుసూదన్‌రావు

కర్నూలు(సెంట్రల్): తిరుపతి మునిసిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్తున్న జేసీ నారపురెడ్డిమౌర్యకు అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. మంగళవారం మౌర్య తన క్యాంపు కార్యాలయంలో విధుల నుంచి రిలీవ్ కావడంతో డీఆర్వో మధుసూదన్ తదితరులు శాలువా కప్పి మొమెంటో బహూకరించారు. అనంతరం ఇన్‌చార్జ్‌గా డీఆర్వోగా కె.మధుసూదన్ రావుకు బాధ్యతలు అప్పగించారు.



జేసీ నారపురెడ్డి మౌర్యను సన్మానిస్తున్న డీఆర్వో కె.మధుసూదన్‌రావు

క్లుప్తంగా

వెబ్‌లింక్‌లు పంపి ఫోన్లు హ్యాక్

డోన్ టౌన్: పట్టణానికి చెందిన ఒక యువకుడు ఎస్‌బీఐ లైఫ్ ఫైనాన్షియల్ అడ్వ యిజర్ పేరుతో ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపును సైబర్ క్రైం నేరగాళ్లు హ్యాక్ చేశారు. గ్రూపులో వెబ్ లింక్‌లు పంపుతూ పలువురు సభ్యుల ఫోన్లను గత కొద్ది రోజులుగా హ్యాక్ చేశారు. ఈ విషయంపై కొందరు మంగళ వారం పట్టణ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయగా కర్నూలులోని సైబర్ క్రైం పోలీసుస్టేషన్‌కు వెళ్లాలని సూచించారు. ఈ గ్రూపులో పట్ట ణానికి చెందిన లాయర్లు, పోలీసులు, ఉపా ధ్యాయులు, బ్యాంకు ఉద్యోగులు తదితరులు దాదాపు 504 మంది సభ్యులుగా ఉన్నారు. హ్యాక్ కాబడిన ఫోన్ల నుంచి మెసేజ్‌లు పెడితే అవి సంబంధిత వ్యక్తికే గాకుండ ఇతరులకు కూడా ఫార్వర్డ్ అవుతున్నట్లు బాధితులు వాపో తున్నారు. ఈ గ్రూపులో ఎస్‌బీఐ యోనో యాప్ పేరిట, యోనో ఎస్‌బీఐ-టీ34-ఏపీకే పేరిట సైబర్ నేరగాళ్లు లింక్ పంపగా కొందరు ఓపెన్ చేయడంతో వారి ఫోన్లు హ్యాక్ అయి నట్లు బాధితులు చెబుతున్నారు. ఇలాంటి లిం క్‌లను గ్రూపులోని వ్యక్తులు ఓపెన్ చేయవద్దని అడ్మిన్ బాషా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై డోన్ బ్రాంచి ఎస్‌బీఐ లైఫ్ అధికారులను బాధి తులు సంప్రదించగా తమకు ఏలాంటి సంబం ధం లేదని, గ్రూపు నుంచి వైదొలగాలని లేదా బ్లాక్ చేసుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోయారు.

శ్రీశైలానికి పెరుగుతున్న వరద ఉధృతి



శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం జలాశయానికి మంగ ళవారం వరద ఉధృతి పెరిగింది. ఒక లక్ష క్యూసెక్కులుగా ఉన్న ప్రవాహం 1,51,790 క్యూసెక్కులకు పెరిగింది. జూరాలలో విద్యుత్ ఉత్పాదన ద్వారా, స్పిల్‌వే ద్వారా శ్రీశైలానికి వరదనీటిని విడుదల చేస్తున్నారు. వరద ప్రవాహం పెరుగుతుండడంతో తెలంగా ణాలోని ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పాదన చేస్తున్నారు. సోమవారం నుంచి మంగళవారం వరకు 2.346 మిలియన్ యూని ట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. అనంతరం నాగార్జునసాగర్‌కు 5,011 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. బ్యాక్‌వాటర్ నుంచి తెలంగా ణాలోని కల్వకుర్తి ఎత్తిపోతలకు 977 క్యూసెక్కులను వాడుకున్నారు. మంగళవారం శ్రీశైలం డ్యాం నీటి మట్టం 842.30 అడుగు లకు చేరుకోగా.. జలాశయంలో 65.5945 టీఎంసీల నీరు నిల్వ ఉంది. డ్యాం పరిసర ప్రాంతాల్లో 8.20 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించండి



వైద్య సేవలపై ఆరాతీస్తున్న కలెక్టర్ రాజకుమారి

గోస్పాడు: రోగులకు మెరుగైన వైద్య సేవలు అం దించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మం డలంలోని యాళ్లూరు సామాజిక ఆరోగ్య కేం ద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రిని పరి శుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు అందు బాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిం చాలని అక్కడి వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, టాయి లెట్లు, తాగునీరు తదితర సదుపాయాలపై పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవలు, ఆస్పత్రిలోని సమస్యలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లల డాక్టర్ అవసరం ఉందని వైద్య సిబ్బంది కలెక్టర్‌కు నివేదించారు. నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనం పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసు కోవాలని కోరగా.. కలెక్టర్ సానుకూలంగా స్పం దించారు. ఆమె వెంట డాక్టర్లు రాజేష్, ప్రశాంత్, భారతి, వైద్య సిబ్బంది ఉన్నారు.

శ్రీగిరిలో కళా వైభవం

- ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణకు దేవస్థానం చర్యలు
- ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలంటెంపుల్: ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్ష ణకు శ్రీశైల దేవస్థానం ప్రత్యేక చర్యలు తీసుకుం టోంది. ఇందులో భాగంగా ధర్మపథం పేరుతో ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుం ది. గతంలో భక్తులు అధికంగా ఉండే శని, ఆది, సోమవారాల్లో మాత్రమే కళారాధన కార్యక్రమాలు నిర్వహించేవారు. అయితే ప్రస్తుతం ప్రతిరోజు సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తద్వారా కళాకారులను దేవస్థానం ప్రోత్సహిస్తోంది.

శ్రీశైల ఆలయంలో వెలసిన భ్రమరాంబా మల్లికా ర్జున స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ దేవస్థాన అధికారులు, అర్చకులు పరిపూర్ణంగా జరి పిస్తున్నారు. అలాగే స్వామిఅమ్మవార్ల భక్తి గీతాలతో పాటు, సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో భక్తుల్లో మరింత భక్తి భావం పెంపొందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. శ్రీశైల క్షేత్రానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం అధిక సంఖ్యలో భక్తులు తర లివస్తారు. క్షేత్రానికి విచ్చేసిన భక్తులకు సౌకర్యవం తమైన స్వామిఅమ్మవార్ల దర్శనంతో పాటు క్షేత్ర పరిధిలో ఉన్నంతవరకు ఆధ్యాత్మికతతో మెలిగేలా భక్తి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కళారాధన కార్యక్రమంలో భాగంగా హరికథ, బుర్ర కథ, భక్తిరంజని, గాత్ర సంగీతం, భజన, తోలుబొ మ్మలాట, వీణా కచేరి, మృదంగ విన్యాసం, సంప్ర దాయ నృత్య ప్రదర్శన ఇలా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆయా కార్యక్రమాల ద్వారా పలువురు కళాకారులు భక్తి గీతాల ఆలాపన, భక్తి గీతాలకు సంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేస్తూ భక్తులను అలరిస్తూ వారిలో ఆధ్యాత్మికత పెంపొం దిస్తున్నారు.





సంప్రదాయ నృత్యాలను ప్రదర్శిస్తున్న కళాకారులు



భజన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



భక్తి గీతాలను ఆలపిస్తున్న కళాకారులు

గతంలో వారానికి మూడు రోజులు మాత్రమే..:

శ్రీశైల దేవస్థానంలో గతంలో భక్తులు అధికంగా ఉం డే శని, ఆది, సోమవారాల్లో మాత్రమే కళారాధన కార్యక్రమాలు నిర్వహించేవారు. అయితే ప్రస్తుతం ధర్మపథం పేరుతో ప్రతిరోజూ కళారాధన కార్యక్ర మాలను నిర్వహిస్తున్నారు. ఆలయ దక్షిణ మాఢవీ ధిలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్వామిఅమ్మవార్ల దర్శనం అనం తరం భక్తులు కళారాధన వేదికకు చేరుకుంటారు. అక్కడ కార్యక్రమాలను వీక్షిస్తూ అధ్యాత్మిక పరవశం పొందుతున్నారు.

తెలుగు, కన్నడ భాషల్లోనూ..:

క్షేత్రంలో మహాశివరాత్రి, ఉగాది, కార్తీకమాసం తది తర ముఖ్య పర్వదినాలు, ఉత్సవాల రోజుల్లో ఆలయ దక్షిణ మాఢవీధిలో ఉన్న కళావేదికతో పాటు, ఆలయ పుష్కరిణి వద్ద, శివదీక్షా శిబిరాల వద్ద ప్రత్యేకంగా కళావేదికలను ఏర్పాటు చేసి సినీ నేపథ్య గాయకులు, సంగీత దర్శకులతో ప్రదర్శ నలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఉగాది మహోత్సవాలకు కన్నడ ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. వారి సౌక ర్యార్థం కన్నడ భాషలోను కళారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఆధ్యాత్మిక భావన పెంచేందుకే..



శ్రీశైల దేవస్థానంలో ధర్మపథం పేరుతో ప్రతి రోజు సాంస్కృతిక కార్య క్రమాలను నిర్వహిస్తు న్నాం. ఆయా కార్యక్ర మాల్లో గ్రామీణ పేద కళా కారులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాం. తద్వారా వారిని కళలలో ప్రోత్సహిస్తూ, పేద కళా కారులకు ఆర్థిక సహకారాన్ని అందించే విధంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ప్రశాంత మైన వాతావరణంలో నిత్యకళారాధన కార్య క్రమాలను నిర్వహిస్తూ భక్తులకు అధ్యాత్మిక చిం తన పెంపొందించేలా కృషి చేస్తున్నాం. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో, ఉగాది మహో త్సవాల్లో, కార్తీకమాసంలో ప్రతి సోమవారం, పౌర్ణమి రోజుల్లో అదనంగా కళావేదికలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

– డి.పెద్దిరాజు, శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి

కస్తూర్బాలో పాము కలకలం



పామును చంపి తీసుకెళ్తున్న యువకుడు

మద్దికెర: స్థానిక కస్తూర్బా విద్యాలయంలో మంగళ వారం పాము చొరబడ డంతో కలకలం రేగింది. పామును చూసి సిబ్బం ది, విద్యార్థులు భయాం దోళనకు గురయ్యారు. తరగతి గదుల్లోకి వస్తుం దేమోనని ఆందోళన చెం దారు. అయితే వాటర్ సంపు వద్ద ఉన్న మోటారు వద్ద ఉండిపోయింది. స్థానికులు వచ్చి పామును చంపడంతో అందరూ ఊపిరి పీల్చు కున్నారు. పాఠశాలలో నిర్మాణ పనులు జరుగుతుం డడంతో కడ్డీలు ఉంచారని దీంతో పాములు వస్తు న్నాయని వాటిని తొలగించాలని విద్యార్థులు, సిబ్బంది కోరుతున్నారు.

తహసీల్దార్ల బదిలీలు

నంద్యాల(అర్బన్): 2024 సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగంగా నంద్యాల జిల్లాలో విధులు నిర్వ ర్తించిన 28 మండలాల తహసీల్దార్లకు సీసీఎల్ఏ కమిషనర్ నుంచి ఉత్తర్వులు వచ్చాయని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జోన్ 4 కింద బదిలీపై వచ్చిన తహసీల్దార్లను గతంలో విధులు నిర్వర్తిం చిన ప్రాంతాలకు బదిలీ చేశారు. వీరంతా ఉమ్మడి అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల నుంచి వచ్చి నంద్యాల జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించారు. తాజాగా వారిని సొంత జిల్లాలకు రిలీవ్ చేశారు. ఆయా జిల్లాల కలెక్టర్లకు రిలీవింగ్ ఆర్డర్లు ఇచ్చి మం డలాలను కేటాయించుకోనున్నారు. అలాగే నం ద్యాల జిల్లా నుంచి వెళ్లిన తహసీల్దార్లు సొంత జిల్లాకు రానున్నారు.

పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం తగదు

- జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి

ఓర్వకల్లు: పల్లెల్లో పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహి స్తే చర్యలు తప్పవని జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి అధికా రులను హెచ్చరించారు. మంగళవారం స్థానిక మం డల పరిషత్ సమావేశ భవనంలో ఆయా శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అంత కుముందు కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ము రుగు కాల్వలు, బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపో యిన బురద, చెత్తాచెదారం, మురుగును తొలగిం చాలన్నారు. మురుగు కాల్వల్లో దోమలు వృద్ధి చెం దకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. తాగునీ టి ట్యాంక్‌లను తరచూ శుభ్రం చేయించాలన్నారు. అనంతరం డీఎల్‌పీఓ తిమ్మక్క, ఎంపీడీఓ మల్లీశ్వ రితో కలిసి కన్నమడకల గ్రామాన్ని సందర్శించారు.

గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలి

గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని హౌసింగ్ పీడీ సిద్దలింగమూర్తి అన్నారు. గ్రామాల్లోని హౌసింగ్ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన వసతులను సమకూర్చాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను ఈ ఏడాది డిసెంబర్ చివరిలోగా పూర్తి చేయా లన్నారు. మస్టర్లను తనిఖీ చేసి 90 రోజుల ఉపాధి పనిదినాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, హౌసింగ్ ఏఈ రామయ్య పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, హౌసింగ్ పీడీ సిద్దలింగమూర్తి

కర్ణాటక మద్యం స్వాధీనం

ఎమ్మిగనూరురూరల్: సెబ్ సర్కిల్ పరిధిలోని మంత్రా లయం మండలం మాధవరం చెక్‌పోస్ట్ సమీపంలో దాచిఉంచిన కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకు న్నట్లు సెబ్ సీఐ భార్గవరెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం స్థానిక సెబ్ కార్యాలయం ఆవరణలో పట్టుబడిన మద్యంను చూపుతూ వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ, ఏఎస్పీ, సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు మాధవరం చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించినట్లు చెప్పారు. చెక్‌పోస్ట్ సమీపంలో పక్క నున్న దారిలో 9 బాక్సుల కర్ణాటక మద్యంను దాచి ఉంచినట్లు సమాచారం అందడంతో తనిఖీ చేపట్టి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మద్యాన్ని దాచి ఉంచిన ఆదోని పట్టణం వాల్మీకి నగర్‌కు చెందిన బోయ మానస, బావాజీ పేటకు చెందిన బోయ వీరేశమ్మ, బోయ ఈరమ్మను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. 9 బాక్సుల్లోని 864 (90 ఎంఎల్) మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.35 వేలు ఉంటుందని తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదే శించినట్లు వెల్లడించారు. సెబ్ ఎస్ఐ సత్యనారా యణ, హెడ్‌కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న మద్యంను చూపుతున్న సెబ్ సీఐ భార్గవరెడ్డి, సిబ్బంది

టీబీ డ్యాంకు కొనసాగుతున్న వరద

- ఆంధ్ర సరిహద్దులోకి ప్రవేశించిన ఎల్లెల్సీ నీరు

హొళగుంద: తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో భారీగా కొన సాగుతండడంతో మంగళవారం కూడా మూడు గేట్ల ద్వారా నీటిని తుంగభద్ర నదిలోకి వదులుతున్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత వాసుల జీవనాడి అయిన తుంగభద్ర రిజర్వాయర్ వారం రోజులుగా డ్యాంకు వరద నీరు పోటెత్తడంతో సోమవారం సాయంత్రం మూడు గేట్లను ఎత్తి నదిలోకి వదులు తున్న సంగతి తెలిసిందే. వరదనీరు డ్యాంలోకి ఆశాజనకంగా వస్తుండడంతో రిజర్వాయర్‌లో 1,633 అడుగులు 105.788 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 1,632 అడుగులతో 95 టీఎంసీల నీటి వరకు నిల్వ అయ్యాయి. ఇన్‌ఫ్లో 85,148 క్యూసెక్కులు ఉంది. అవుట్‌ఫ్లో కాలువలకు 5,901, గేట్లు, విద్యుత్ ఉత్పత్తి ద్వార 9,149లో కలిపి మొత్తం 15,159 క్యూసెక్కులు బయటకెళ్తున్నాయి.



తుంగభద్ర డ్యాం 3 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న దృశ్యం

ఆంధ్ర కాలువలో ప్రవేశించిన తుంగభద్ర నీరు..

దిగువ కాలువ(ఎల్లెల్సీ)కు ఈ నెల 19న ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు సాగు, తాగు నీరును అందించడా నికి దిగువ కాలువకు నీటిని విడుదల చేసిన సంగతి తెలిసిందే. మంగళవారం సాయంత్రం టీబీ బోర్డు సరి హద్దు (250 కి.మీ., హన్వాళ్ సెక్షన్)ను దాటి ఆంధ్ర లోకి ప్రవేశించాయి. తాగునీటి ఎద్దడితో అల్లాడుతున్న ప్రజలు కాలువకు నీరు రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలువలో 50 క్యూసెక్కుల మేర నీటి పరి మాణం పెరుగుతూ గంటకు రెండున్నర కిలోమీటర్ ప్రవహిస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు.

శ్రీశైలంలో తెలంగాణ మద్యం పట్టివేత

శ్రీశైలం: క్షేత్ర పరిధిలోనికి టీఎస్ఆర్టీసీ బస్సు ద్వారా అక్రమంగా మద్యం రవాణా అవుతుందనే సమాచా రంతో సీఐ ఆధ్వర్యంలో వన్‌టౌన్ పోలీసులతో కలి సి స్థానిక టోల్‌గేట్ వద్ద తనిఖీలు చేపట్టారు. మంగ ళ వారం ఉదయం టీఎస్ఆర్టీసీ బస్సులో ఇద్దరు మహి ళలు 248 మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారని సీఐ ప్రసాద్‌రావు చెప్పారు. శ్రీశైలానికి చెందిన ఆర్.బుజ్జి బాయ్, మహబూబ్‌నగర్ జిల్లా కొర్రతండా గ్రామా నికి చెందిన కేతావత్ శాంతి నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపా రు. వారిని అదుపు లోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. తనిఖీల్లో వన్‌టౌన్ పోలీసులు రఘునాథుడు,బాలకృ ష్ణ, మహేష్, నాగవేణి పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో సీఐ ప్రసాద్‌రావు, పోలీసులు

బైక్ అదుపుతప్పి యువకుడి దుర్మరణం

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి పట్టణ సమీపంలోని కృష్ణ గిరి మండలం తొగర్చేడు రహదారిలో బైక్ అదుపు తప్పి బోయ మధుశేఖర్ (21) మృతి చెందాడు. మృతుడి తండ్రి పెద్దరాముడు మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సునీల్‌కుమార్ తెలి పిన వివరాలు ఇలా ఉన్నాయి. తొగర్చేడుకు చెందిన పెద్దరాముడు కుటుంబం ఏళ్ల క్రితం నుంచి వెల్దుర్తి పట్టణం వీరన్నగట్టు కొండపేటలో నివాసముంటు న్నారు. వీరి కుమారుడు బోయ మధుశేఖర్ సోమవారం రాత్రి మరో యువకుడిని బైక్‌పై తొగ ర్చేడులో వదిలి రాత్రి 10 గంటల సమయంలో తిరిగి వెల్దుర్తికి బయలుదేరాడు. అయితే ఇంటికి చేరుకోలేదు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఆ మార్గంలో ఆటోలో వెళ్లిన కూలీలు రహదారి పక్కన పడిఉన్న బైక్, యువకుడి మృతదేహాన్ని గమనించారు. విషయం తెలుసుకుని మృతుడి కుటుంబీకులు, వెల్దుర్తి పోలీసులు అక్కడికి చేరుకు న్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెల్దుర్తి సీహెచ్‌సీకి తరలించారు. అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. గౌండా పని, ఇతరత్రా కూలి పనులు చేస్తూ కుటుంబానికి చేదోడుగా ఉన్న తమ ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లి దండ్రులు శోకసంద్రంలో మునిగారు.



ఘటనా స్థలంలో బోయ మధుశేఖర్ మృతదేహం

చెరువు మట్టి తరలింపుపై ఉద్రిక్తత

- అక్రమంగా మట్టి తరలించేందుకు టీడీపీ నాయకుల ఎత్తులు
- ఇరిగేషన్ శాఖ ద్వారా అనుమతులు
- గ్రామస్తులు అడ్డుకోవడంతో బెదిరింపులు
- ఘటనపై ఎస్పీ, ఇంటలిజెన్స్ వర్గాల ఆరా



మట్టిని తరలించేందుకు లారీపై తీసుకొచ్చిన ప్రొక్లెయిన్



పిక్కిలివానిపల్లె చెరువు

వెల్దుర్తి(కృష్ణగిరి):అధికారం ఉపయోగించి అక్రమంగా మట్టిని తరలించి సొమ్ము చేసుకోవాలనే టీడీపీ నాయ కుల కుయుక్తులకు ఆ గ్రామస్తులు ఎదిరించారు. ఈ క్రమంలో పోలీసులతో బెదిరించినా గ్రామస్తులు వెన క్కి తగ్గకపోవడంతో చివరకు అధికారుల నుంచి పరి మ్మిషన్ తీసుకొచ్చారు. ఈ పర్మిషన్ కాపీని అడ్డుపెట్టుకుని చెరువు నుంచి ఎర్రమట్టిని తరలించి సొమ్ము చేసుకో వాలనుకున్నా మంగళవారం మరోమారు గ్రామస్తులు ఏకమై ఎదురుతిరగడంతో చేసేది లేక ప్రొక్లెయిన్‌ను వెనక్కి తీసుకెళ్లారు. ఈ ఘటన వెల్దుర్తి మండలం, పిక్కిలివానిపల్లె గ్రామంలో చోటు చేసుకుంది.

కేసులు పెడతామని బెదిరింపులు

ఈ నెల 14న వెల్దుర్తి మండలం, ఎల్.నగరం గ్రామ పంచాయతీ పరిధిలోని పిక్కిలివానిపల్లె చెరువు నుంచి మట్టి తరలించేందుకు అధికార పార్టీ నాయకుల అం డతో కొందరు ప్రొక్లెయిన్, టిప్పర్లతో వచ్చారు. విష యం తెలుసుకున్న గ్రామస్తులు ఆ రోజు అడ్డుకున్నా రు. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేసి నాయకుల కు అండగా సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించగా గ్రా మస్తులు ససేమిరా అనడంతో వారు వెనుదిరగాల్సి వచ్చింది.దీంతో తమ అక్రమసంపాదనను అడ్డుకు న్న గ్రామస్తులను ఎలాగైనా బెదిరించాలనుకున్నారు. మళ్లీ 15వ తేదీ సాయంత్రం గ్రామంలోని కొందరిని వెల్దు ర్తిలోని సర్కిల్ కార్యాలయానికి సీఐ బీవీ మధుసూదన్ పలిపించి మట్టి రవాణాను అడ్డుకుంటే గంజాయి, నాటుసారా కేసులు పెడతామని బెదిరించారు. దీంతో గ్రామస్తులు తమకు న్యాయం చేయాలని విషయాన్ని మీడియా ద్వారా ఉన్నతాధికారులకు విన్నవించారు.

టిప్పర్ మట్టిని తరలిస్తే రూ.3 వేలు

మండలానికి చెందిన ఓ టీడీపీ నాయకుడు చెరువు మట్టిని ఇటుక బట్టీలకు తరలించి ఒక్కో టిప్పర్‌పై రూ.3 వేలు కమీషన్ తీసుకునేలా ఒప్పందం చేసు కున్నట్లు సమాచారం. దీంతో ఎలాగైనా తమ పంతం నెగ్గించుకోవాలని మైనర్ ఇరిగేషన్ శాఖ నుంచి మండ లంలోని ఓ గ్రామానికి చెందిన ఇటుక బట్టీల యజమా నుల ద్వారా పొలాలకు మట్టిని తోలుకునేందుకు అను మతులు తీసుకున్నట్లు తెలిసింది. అయితే ఆ పర్మిష న్‌లో చెరువు సమీపంలోని పొలాలకు మాత్రమే మట్టిని తరలించుకునేందుకు అనుమతులు ఇచ్చినట్లు, అదీ పగటి పూట అధికారుల సమక్షంలో మట్టిని తర లించాలని, చెరువులో మట్టిని తీయడం వల్ల కట్టకు ఏదైనా నష్టం జరిగితే పర్మిషన్ పొందిన వారే సొంత ఖర్చులతో మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. అయితే టీడీపీ నాయకులు పొలాలకు అని చెప్పి పక్క గ్రామాల్లోకి ఎలా తీసుకెళతారని, అందుకే తామంతా ఏకమై అడ్డగిస్తున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు.

పోలీసుల ఓవరాక్షన్

అధికార పార్టీ నాయకుల మెప్పు పొందేందుకు పోలీ సులు ఈ ఘటనను సాగదీస్తున్నట్లు తెలుస్తోంది. అక్ర మంగా తరలించే వాటిని అడ్డుకుని న్యాయం చేయా ల్సిన పోలీసులే గ్రామస్తులను బెదిరించడం చూస్తే వారి వ్యవహారం ఇట్టే అర్థమవుతోంది. పోలీసుల చర్య లపై జిల్లా నిఘా విభాగం, ఇంటెలిజెన్స్ విభాగం ప్రత్యేక దృష్టి పెట్టింది. మట్టిని తరలించే విషయంలో ప్రజలకు అండగా ఉండాల్సిన సీఐ, ఎస్ఐలే ముందుం డి అక్రమార్కులకు సహకరిస్తున్నట్లు జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఇదిలా ఉండగా గ్రామంలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ఆందోళన గ్రామస్తుల్లో నెలకొంది. చెరువులో మట్టిని గ్రామంలోని పొలాలకు తీసుకెళ్లేందుకు తమకు ఎలాం టి అభ్యంతరం లేదని, పక్క గ్రామాలకు తరలిస్తుంటే మాత్రం అడ్డుకుని తీరతామని గ్రామస్తులందరూ ముక్తకంఠంతో చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి తమ గ్రామానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఇతర గ్రామాలకు మట్టి తరలిస్తే అడ్డుకుంటాం



చెరువు మట్టిని గ్రామ పరిసరాల్లోని రైతులు ఎవరైనా తమ పొలాలకు తోలుకోవచ్చు. అలా కాకుండా ఇతర గ్రామాలకు, ఇటుకల బట్టీలకు తరలిస్తామంటే అడ్డుకుంటాం. ఇప్పటికే మట్టి తరలింపును అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని గ్రామస్తులను పోలీసులు బెదిరించారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన అధికారులే ఇలా చేస్తే మాకు దిక్కేవరు. ఉన్న తాధికారులు స్పందించి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి.

– బోయ తిమ్మరాజు, పిక్కిలివానిపల్లె

ఉన్నతాధికారులు స్పందించాలి



గ్రామంలో గత వారం రోజులుగా ఉద్రిక్తత ఏర్పడినా అధికారులు స్పందించడం లేదు. అండగా ఉండాల్సిన మండల అధికారులు అక్రమంగా మట్టిని తరలించేం దుకు చూస్తున్న వారికే అండగా గ్రామస్తులపై బెదిరిం పులకు దిగుతున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇప్పటికైనా స్పందించి గ్రామానికి అండగా నిలవాలి. మట్టి తరలింపునకు ఇచ్చిన పర్మిషన్‌ను రద్దు చేయాలి.

–డి. పుల్లయ్య, పిక్కిలివానిపల్లె

అక్రమ తవ్వకాలపై కొరడా

- నోటీసులు జారీ చేసిన గనుల శాఖ

కర్నూలు (టౌన్): అక్రమ తవ్వకాలపై గనుల శాఖ కొరడా ఝులిపించింది. గత నెల 22వ తేదీ కర్నూలు మండలం దిన్నెదేవరపాడు పరిధిలో సర్వే నంబర్ 309లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపట్టారు. అనుమతులు లేకపోవడం తో గనుల శాఖ అధికారులు దాడులు చేశారు. అక్రమం గా తవ్వకాలు చేస్తున్న హిటాచీ యంత్రాన్ని సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తర లించారు. బాధ్యులైన దండోర లక్ష్మణ్, అశోక్‌కు నోటీసులు జారీ చేశారు. దీనిపై వారు హైకోర్టును ఆశ్రయించారు. బాధ్యులైన ఇద్దరు వ్యక్తిగతంగా రూ.2 లక్షలు బాండు సమర్పించాక హిటాచీ వాహనాన్ని విడుదల చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



రుద్రవరంలో అక్రమ తవ్వకాలను అడ్డుకున్న గనులు, రెవెన్యూ శాఖ అధికారులు

కర్నూలు రూరల్ మండలంలో...

కర్నూలు రూరల్ మండలం రుద్రవరం గ్రామంలో అక్రమంగా గ్రావెల్ తవ్వు తున్న సమాచారం మేరకు గనుల శాఖ అధికారులు దాడులు చేశారు. సర్వే నంబర్ 608 లో 1900 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తవ్వారు. పట్టా ల్యాండ్ కావడంతో సంబంధిత వ్యక్తులు సుజాత, విద్యావతిలకు అధికారులు నోటీ సులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గనులు, భూగర్భ శాఖ ఉప సం చాలకులు రాజశేఖర్ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా తవ్వకాలు చేప డితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో గనుల శాఖ అధికారులతో పాటు రాయల్టీ ఇన్‌స్పెక్టర్ మురహరి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు కృషి



విద్యార్థి నైపుణ్యాన్ని పరీక్షిస్తున్న డీఈఓ శామ్యూల్

కర్నూలు కల్చరల్: ప్రభుత్వ పాఠశాలల్లో శిక్ష సప్తాహ్ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోందని డీఈఓ శామ్యూల్ అన్నారు. మంగళవారం బండమీద తాండ్రపాడు ఎంపీపీఎస్ మోడల్ ఫౌండేషన్ పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్ష సప్తాహ్ కార్యక్రమాన్ని డీఈఓ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. విద్యార్థుల పునాది అభ్యసనలో భాగంగా భాష, గణితం, సంఖ్యాక శాస్త్రాల నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. డైట్ ప్రిన్సిపాల్ వసుంధరాదేవి, ఉపాధ్యాయులు, పర్యవేక్షణ అధికారి డాక్టర్ రఫి, ప్రాథమ్ జిల్లా కోఆర్డినేటర్ దావీదు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పీడీ మృతి



అబ్రహాంలింకన్(ఫైల్)

కర్నూలు (టౌన్): కల్లూరు మండలం ముజఫర్ నగర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ (59) అబ్రహాంలింకన్ అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు. సొంత ఊరు గిద్దలూరు వెళ్లిన ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన రెజ్లింగ్ సంఘం కార్యదర్శిగా వ్యవహరించారు. ఆయన మృతికి ఒలింపిక్ సంఘం సభ్యులు, క్రీడా సంఘాల ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

అత్యాచారాలు, హత్యలపై ఉద్యమిద్దాం

కర్నూలు కల్చరల్: కెప్టెన్ లక్ష్మీ సెహగల్ స్ఫూర్తితో అత్యాచారాలు, హత్యల నివారణ కోసం ఉద్యమిద్దామని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆర్ఎంకే ప్లాజాలోని నారాయణ జూనియర్ కళాశాలలో 'మహిళలు, మైనర్ బాలికలపై అత్యాచారాలు, హత్యలు నివారిద్దాం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రోజురోజుకూ మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం చేసినప్పటికీ సమర్థవంతంగా అమలు చేసే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నాయని ఆరోపించారు. దీనిని నివారించాల్సిన అవసర ముందన్నారు. ఐద్వా జిల్లా కోశాధికారి పీఎస్ సుజాత పాల్గొన్నారు.

11న విలేజ్ సర్వేయర్లకు ఆన్‌లైన్ టెస్ట్

కర్నూలు(సెంట్రల్): విలేజ్ సర్వేయర్లకు ఆగస్టు 11వ తేదీన ఆన్‌లైన్ ప్రాక్టికల్ టెస్టు నిర్వహించనున్నట్లు సర్వే ఏడీ మునికన్నన్ తెలిపారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ.. ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించే ఆన్‌లైన్ ట్రైనింగ్‌కు విలేజ్ సర్వేయర్లు హాజరు కావాలన్నారు. ఈ ట్రైనింగ్‌కు హాజరైన వారే ఆన్‌లైన్ ప్రాక్టికల్ టెస్టుకు హాజరయ్యేందుకు అర్హులని తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

కర్నూలు(సెంట్రల్): వీకర్‌సెక్షన్ కాలనీలోని సీపీఎం కార్యాలయంలో కెప్టెన్ లక్ష్మీ షెహగల్ 12వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అమీలియో ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో డాక్టర్లు లక్ష్మీప్రసాద్, మున్వీర్, బి.రామాదేవి రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అంతకుముందు శిబిరంలో లక్ష్మీ సెహగల్ చిత్రపటానికి సీఐటీయూ నాయకులు రాముడు, భాస్కర్, జమ్మన్న పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

లారీ బోల్తా



సి.బెళగల్ సమీపంలో బోల్తాపడిన ఎరువుల బస్తాల లారీ

సి.బెళగల్: కర్నూలు నుంచి సి.బెళగల్ 280 యూరియా ఎరువు బస్తాలను సి.బెళగల్‌కు తీసుకొస్తున్న లారీ (నంబర్ ఏపీ21టీ6111) మంగళవారం అదుపు తప్పి బోల్తా పడింది. సి.బెళగల్ సమీపంలో ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను తప్పించబోవడంతో అదుపు తప్పినట్లు లారీ డ్రైవర్ లక్ష్మికాంతరెడ్డి తెలిపారు. లారీలో డ్రైవర్ మాత్రమే ఉండగా, ఎలాంటి గాయాలు తగలకుండా బయటపడ్డాడు. ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపాడు.

ఆటోవాలా.. ఇష్టారాజ్యం చెల్లదిక!

- ఆటోలపై నిబంధనలు కఠినతరం
- ప్రత్యేక కార్యాచరణ చేపట్టిన ట్రాఫిక్ పోలీసులు



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కర్నూలు: కర్నూలు నగరంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఆటోవాలాలపై చర్యలు తీసుకునేందుకు ట్రాఫిక్ పోలీసులు కార్యాచరణకు దిగారు. పరిమితికి మించి జనాన్ని ఎక్కించుకోవడం, అనుమతి లేని చోట పార్కింగ్ చేసి వాహన రాకపోకలకు అంతరాయం కలిగించడం, వ్యతిరేక మార్గం (అపసవ్య దిశ)లో వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు. ఈ విషయమై ముందుగా ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించడంతో పాటు వారిలో చైతన్యాన్ని నింపే దిశగా కార్యాచరణ చేపట్టారు. గత వారం రోజులుగా నగరంలోని ప్రధాన రహదారుల గుండా ఉదయం, సాయంత్రం వేళల్లో ఆటో డ్రైవర్ల అడ్డాలకు వెళ్లి అవగాహన నిర్వహిస్తున్నారు.

పెరిగిన ఆటోల సంఖ్య

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోజురోజుకు ఆటోల సంఖ్య కూడా నగరంలో పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం ఉద్యోగ, వ్యాపారులతో పాటు రోజువారి కార్యక్రమాలకు వాహనం తప్పనిసరి అయ్యింది. ఈ నేపథ్యంలో అందరికీ అందుబాటులో ఉండే ప్రయాణ సాధనాల్లో ముఖ్యమైనవి ఆటోలే. వీటిలో నిత్యం వేలాది మంది ప్రయాణిస్తున్నారు. అయితే నిబంధనలను ఉల్లంఘించి, పరిమితికి మించి ఎక్కించడం, ప్రధాన రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా ఆపేయడం వంటివి చేస్తున్నారు. దీంతో పాటు డ్రైవింగ్‌పై సరైన అవగాహన లేనివారు నడుపుతుండటంతో నిత్యం ఏదో ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయి.

కిక్కిరిసిన ఆటోలతోనే ప్రమాదం...

మూడు చక్రాలతో నడిచే అత్యంత తేలికపాటి వాహనం ఆటో. దాని సామర్థ్యం తక్కువగా ఉంటుంది. ఏమాత్రం ఆదమరుపుగా నడిపినా ప్రమాదాలకు గురికావాల్సిందే. ఇదే విషయం రవాణా శాఖ పరిశీలనలో కూడా తేలింది. మిగతా వాహనాలతో పోలిస్తే మూడు చక్రాల వాహనాలతో జరిగే ప్రమాదాలు పది రెట్లు అధికంగా ఉన్నట్లు అధికారుల సమాచారం. నలుగురు లేదా ఏడుగురు ప్రయాణించే సామర్థ్యం మాత్రమే ఉంటుంది. అంతకుమించి ఎక్కించుకుని నడిపితే సురక్షితం కాదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. డ్రైవర్ సీటులో ఎడమ, కుడి పక్కన కూర్చోవడం వల్ల నడిపేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఏ చిన్న ప్రమాదం జరిగినా ప్రాణనష్టం జరుగుతుంది. దీంతో పాటు రోడ్డుపై ఇష్టానుసారంగా నిలపడం, ప్రయాణికులను దింపేసిన తర్వాత పక్క, వెనుక వచ్చే వాహనాలను చూసుకోకుండా మలుపు తిప్పడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

చైతన్యంతోనే ప్రమాదాల నివారణ



రోడ్డు ప్రమాదాల్లో ఆటోలవే ఎక్కువగా ఉంటున్నాయి. ఆటోడ్రైవర్లు అవగాహన లోపంతో ఇష్టానుసారంగా వ్యవహరించడమే దీనికి కారణం. నగరంలో ప్రమాదాలు నియంత్రించేందుకు ఉన్నతాధికారుల సూచన మేరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. ఆటోల వల్ల జరిగే ప్రమాదాలు, ప్రజలకు కలిగే అసౌకర్యాలపై అవగాహన కల్పిస్తున్నాం. నిబంధనలు పాటించని వారి పట్ల ఇకపై కఠినంగా వ్యవహరిస్తాం. ఇదంతా వారిలో చైతన్యం తీసుకురావడం కోసమే. అయినా మారకపోతే కొత్త చట్టాలను అమలు చేసి కఠినంగా వ్యవహరిస్తాం.

– గౌతమి, ట్రాఫిక్ సీఐ

నిబంధనలు గుర్తుంచుకోవాలి

- ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే అందులో ప్రయాణిస్తున్న ఏ ఒక్కరికీ ప్రమాద బీమా వర్తించదు. వారికి ప్రభుత్వ పథకాలు, పరిహారం వర్తించవు.
- తప్పుడు మార్గంలో ప్రయాణిస్తూ ప్రమాదం పాలైతే ఆ వాహనానికి, నడిపే వ్యక్తికి ఏ విధమైన బీమా రాదు. సక్రమమైన మార్గంలో ప్రయాణించే వ్యక్తిపై ఎలాంటి కేసులు ఉండవు.
- వ్యతిరేక మార్గంలో వచ్చే వారి వల్ల ఇతరులకు ప్రమాదం జరిగితే ప్రమాదం చేసిన వ్యక్తి ఆస్తి నుంచి రూ.20 లక్షలను ప్రమాదంలో గాయపడిన, మరణించిన వ్యక్తికి పరిహారంగా ఇవ్వాల్సి ఉంటుంది.
- సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ఆటో నడిపి ప్రమాదం చేస్తే మరణించిన, గాయలపాలైన వ్యక్తికి ప్రమాదం చేసిన వ్యక్తి నష్టపరిహారం చెల్లించాలి.
- మోటారు వాహన చట్టం ప్రకారం పరిమితికి మించి ప్రయాణికులతో పట్టుబడిన లేదా వ్యతిరేక దిశలో ప్రయాణించినా ఆటోను సీజ్ చేస్తారు.
- పాఠశాల ఆటోల్లో పరిమితికి మించిన విద్యార్థులతో ప్రయాణాలను విద్యాలయాల యాజమాన్యాలు అనుమతించరాదు.
- తమ పిల్లలు వెళ్తున్న ఆటోలో ఎంతమంది విద్యార్థులను డ్రైవర్లు ఎక్కిస్తున్నారో తల్లిదండ్రులు పరిశీలించాలి. నిబంధనలు పాటించకపోతే తక్షణమే రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటారు.

అంకెల గారడీగా కేంద్ర బడ్జెట్

కర్నూలు(సెంట్రల్): పార్లమెంట్‌లో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె.బాబురావు మంగళవారం ఓ ప్రకటనలో విమర్శించారు. ఈ బడ్జెట్‌లో ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఏపీకి సుమారు రూ.12 లక్షల కోట్ల ఆర్థిక సాయం చేయాల్సిన సందర్భంలో ఐదేళ్లకు రూ.5 లక్షల కోట్లు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. బడ్జెట్‌లో కేవలం రాజధానికి నిధులు ఇస్తామని చెప్పారు తప్పా ఎలా ఇస్తారో చెప్పలేదన్నారు. పోలవరం మీద కబుర్లు చెప్పి తప్పించుకున్నారని విమర్శించారు.

విద్యారంగానికి మొండిచెయ్యి

కర్నూలు కల్చరల్: కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచెయ్యి చూపారని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్‌లో విద్యారంగానికి ఇచ్చిన ప్రాధాన్యత గానీ కేటాయింపులు గానీ నిరాశపరిచేలా ఉన్నాయని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రసంగంలో చెప్పిన 9 ప్రాధాన్యతల్లో విద్యా రంగం లేకపోవడం విచారకరమని వాపోయారు. అలాగే ఆదాయపు పన్నుకు సంబంధించి వేతన జీవులను నిరాశ పరిచారని పేర్కొన్నారు. ప్రామాణిక తగ్గింపును రూ.50 వేల నుంచి రూ.75 వేలకు పెంచి పాత పన్ను విధానంలో ఎటువంటి మార్పు చేయకుండా కొత్త పన్ను విధానంలో అంతర్గతంగా పన్న స్లాబులు మార్పులు చేసి నిక్కచ్చిగా ఆదాయ పన్ను చెల్లించేలా చేయడం దారుణమని వెల్లడించారు.

రెడ్‌బుక్ కాదు.. అంబేడ్కర్ రాజ్యాంగం కావాలి

- దాడులు ఆపకపోతే ప్రజలే తిరగబడతారు
- అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి ఢిల్లీకి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ నేతలు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కర్నూలు (టౌన్): రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం కాదు. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అమలుచేయాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్ర బోస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలపై ఇలాగే దాడులు కొనసాగితే ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు. మంగళవారం స్థానిక పాతబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద చేపట్టనున్న ధర్నాలో పాల్గొనేందుకు పార్టీ నేతలతో కలిసి బయలుదేరివెళ్లారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులు, హత్యలను వెంటనే ఆరికట్టాలన్నారు. రెడ్‌బుక్ ఆధారంగానే రాష్ట్రంలో అరాచకాలు జరుగుతున్నాయని ప్రజల్లో చర్చ జరుగుతోందన్నారు. తక్షణమే రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని తగలబెట్టాలని డిమాండ్ చేశారు. అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ఆటవిక పాలనకు శ్రీకారం చుట్టిందనిన్నారు. కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, దాడులకు స్వస్తి పలికి ప్రజలకు సేవ చేస్తే కాస్తయినా మంచిపేరు దక్కుతుందని సూచించారు. ఎన్నికల వేళ ఎన్నో హామీలు ఇచ్చారని వాటిని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మకు వందనం పథకంపై స్పష్టత ఇవ్వాలని, మొదటి సంతకం చేసిన డీఎస్సీ ఏమైందని, నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ యూనస్‌బాషా, గోనెగండ్ల మురళి, నాయుడు, రాముడు, నన్నూర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఊరేగింపు



అమ్మవారిని ఊరేగిస్తున్న కాలనీవాసులు

కర్నూలు కల్చరల్: ఆషాఢ మాసం మంగళవారాన్ని పురస్కరించుకొని కర్నూలు ఓల్డ్‌సిటీలోని మేధరి వీధిలో సుంకులమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మేళతాళాలు, బోనాలతో నగరంలోని వీధుల్లో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఆలయ కమిటీ పెద్దలు జీఎల్‌వీ శేషయాదవ్, వెంకటేశ్వర్లు, చక్రపాణి, రంగ, చంద్రశేఖర్, బి.వెంకటేశ్వర్లు, రాజు, గణేష్ బృందం, నవతరంగ్ సేన పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి



క్రీడాకారులను అభినందిస్తున్న జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు

కర్నూలు (టౌన్): రాష్ట్ర స్థాయిలో పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు సూచించారు. ఈనెల 13, 14 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్ అంతర్ జిల్లా స్విమ్మింగ్ పోటీల్లో స్విమ్మింగ్ క్రీడాకారులు దేవస్రుత్ సాయి, వర్షిక, ఈనెల 16, 17 తేదీల్లో కాకినాడలో నిర్వహించిన 8వ రాష్ట్రస్థాయి మోడ్రన్ పెంటాథ్లాన్ క్రీడా పోటీల్లో షేక్ సామియా, తన్జీమ్, లహరి, చిరు చరణ్ పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను తన చాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు.

శానిటేషన్ డ్రైవ్ కొనసాగించండి

కర్నూలు(సెంట్రల్): వర్షాకాలం ముగిసే వరకు శానిటేషన్ డ్రైవ్ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. ఆయన మంగళవారం సాయంత్రం జిల్లాలోని మండలాల ప్రత్యేకాధికారులు, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లు, ఇతర అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా శానిటేషన్ డ్రైవ్‌పై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. షెడ్యూల్ ప్రకారం శానిటేషన్ డ్రైవ్‌లను నిర్వహించి నివేదికలు పంపాలని ప్రత్యేకాధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకూడదని, క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేయాలని సూచించారు. కాలువలను శుభ్రం చేయడం, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టడంతోపాటు ఇతర పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తేనే డెంగ్యూ, అతిసార, డయేరియా అదుపులోకి వస్తాయన్నారు. గూడూరు, గోనెగొండ్ల, కోడుమూరు, కౌతాళం మండలాల్లో శానిటేషన్ కార్యక్రామలు సరిగ్గా జరడంలేదని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తం కావాలన్నారు. ఆదోని డివిజన్‌లోని ఎస్ఎస్ ట్యాంకులను ఎల్ఎల్‌సీ నీటితో నింపి ప్రతిరోజూ నివేదిక పంపాలని ఆర్‌డబ్ల్యూఎస్, డీపీఓలను ఆదేశించారు. ఆలూరులో నీటిసమస్య ఉందని పత్రికల్లో వార్తలు వస్తున్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యను తేలికగా తీసుకోవద్దని పత్తికొండ ఆర్‌డీఓను ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో సబ్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ, పత్తికొండ ఆర్‌డీఓ రామలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీపీఓ నాగరాజునాయుడు, జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి పాల్గొన్నారు.

గుండమ్మ కుటుంబానికి రక్షణ కల్పించాలి

కర్నూలు: ఆదోని నియోజకవర్గం నాగనాథనహళ్లి గ్రామంలో దళిత మహిళ గుండమ్మను ఈ నెల 12న భూ తగాదా కారణంగా ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేశారని, ఆమె కుటుంబానికి రక్షణ కల్పించాల్సిందిగా డీసీసీ అధ్యక్షుడు కె.బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయానికి వెళ్లి నూతన ఎస్పీ బిందుమాధవ్‌ను కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి వినతిపత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో హత్యా రాజకీయాలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. గుండమ్మ కుటుంబంపై అగ్రవర్ణ వ్యక్తులు దాడి చేస్తే ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించలేదన్నారు. గుండమ్మ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం, ఐదెకరాల పొలం, ఇల్లు, రూ.50 లక్షల పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండమ్మ హత్యలో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న ఆమె కుమారుడు కిషోర్‌కు 1+1 గన్‌మెన్లతో రక్షణ కల్పించాలని కోరారు. జిల్లా కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం మాదిగ, డీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

ఆరవ రోజు 3 నామినేషన్ల దాఖిలు

- నేటితో ముగియనున్న నామినేషన్ల పర్వం



నామినేషన్ పత్రాలను సమర్పిస్తున్న 31వ వార్డు కార్పొరేటర్ మిద్దె చిట్టెమ్మ

కర్నూలు (టౌన్): నగరపాలక స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం ముగ్గురు కార్పొరేటర్లు తమ నామినేషన్లను దాఖలు చేశారు. నగరపాలక సంస్థలోని అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ వద్ద 31వ వార్డు కార్పొరేటర్ మిద్దె చిట్టెమ్మ, 3వ వార్డు కార్పొరేటర్ షేక్ షాజహాన్ పర్వీన్, 50వ వార్డు కార్పొరేటర్ షేక్ అహమ్మద్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. ఈ నెల 24వ తేదీతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని వెల్లడించారు. కార్యదర్శి నాగరాజు, మేనేజర్ చిన్న రాముడు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

కర్నూలు (టౌన్): నగర పాలక రెవెన్యూ అధికారిగా ఇశ్రాయేలు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ రెవెన్యూ అధికారిగా పనిచేసిన వీరస్వామి గత నెల 30న పదవీ విరమణ పొందారు. అప్పటినుండి ఇన్‌చార్జ్ ఆర్ఓగా నగరపాలక మేనేజర్ చిన్నరాముడు వ్యవహరిస్తున్నారు. సీనియారిటీ ప్రకారం సూపరింటెండెంట్‌గా ఉన్న ఇశ్రాయేలును రెవెన్యూ ఆఫీసర్‌గా నియమించాలన్న అంశంపై ఈ నెల 15న నిర్వహించిన పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో ఆమోదం లభించింది. కమిషనర్ ఆయన్ను రెవెన్యూ ఆఫీసర్‌గా నియమించడంతో తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ ఆఫీసర్‌గా తనకు కేటాయించిన 1 నుంచి 39 పేటలు, 52 నుంచి 69 పేటలు 96 నుంచి 127 రెవెన్యూ పేటలకు సంబంధించి వ్యవహారాలు పర్యవేక్షిస్తానని చెప్పారు.

ఏఎంసీ, క్యాజువాలిటీ విస్తరణ అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న బాలునాయక్

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏఎంసీ, క్యాజువాలిటీ విస్తరణ అభినందనీయమని ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు బాలునాయక్ తెలిపారు. మంగళవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏఎంసీ విభాగానికి అదనంగా 12 ఐసీయూ బెడ్స్, 12 మానిటర్లు, వెంటిలేటర్లు, క్యాజువాలిటీలో 20 పడకలు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. రోగుల రద్దీకి అనుగుణంగా చర్యలు చేపట్టడం వల్ల బాధితులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. దీనివల్ల ఏఎంసీ, క్యాజువాలిటీలలో పడకల కొరత తీరుతుందన్నారు. సెక్రటరీ ఖాజాముద్దీన్, ట్రెజరర్ సురేష్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

కర్నూలు(సెంట్రల్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మారడంతో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించే కుట్ర చేయడం అన్యాయమన్నారు. రాజకీయ కక్షతో ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పథకం ప్రారంభమైనప్పటి నుంచి 18 ఏళ్లుగా పనిచేస్తున్న వారిని కూడా తొలగించే కుట్రలు చేస్తున్నారని, అందుకు అధికారులు కూడా వత్తాసు పలకడం అన్యాయమని వాపోయారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీఎస్ రాధాకృష్ణ, ఎండీ అంజిబాబు పాల్గొన్నారు.

రేపు జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

కర్నూలు (టౌన్): స్థానిక జొహరాపురంలోని మున్సిపల్ టెన్నిస్ కోర్టులో ఈనెల 25న జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సాఫ్ట్ టెన్నిస్ సంఘం ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన జట్లు వచ్చే నెల 4, 5 తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు జిరాక్స్, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో హాజరు కావాలని సూచించారు. వివరాలకు 96442 587333 సెల్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఘనంగా బాల గంగాధర తిలక్ జయంతి



బాల గంగాధర్ తిలక్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

కర్నూలు కల్చరల్: స్థానిక బి.క్యాంప్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం బాల గంగాధర్ తిలక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి, అధ్యాపకులు బాల గంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. భారతదేశంలో బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా బాలగంగాధర్ తిలక్ స్థాపించిన 'కేసరి' పత్రిక ద్వారా ప్రజల్లో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని కలిగించారన్నారు. ప్రజాభిమానాన్ని పొంది 'లోకమాన్య' తిలక్‌గా పేరుగాంచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, కృష్ణమోహన్, సోమేష్, ఉల్లోజి రావు, చిన్నమల్లేశ్వరుడు తదిరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ కమిషనర్‌గా రామలింగేశ్వర్

కర్నూలు (టౌన్): నగరపాలక ఇన్‌చార్జ్ కమిషనర్‌గా రామలింగేశ్వర్ వ్యవహరించనున్నారు. కమిషనర్ భార్గవ్‌తేజ పదోన్నతిపై గుంటూరు జాయింట్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన మంగళవారం రిలీవ్ కావడంతో ఇన్‌చార్జ్‌గా అదనపు కమిషనర్ బాధ్యతలు చేపట్టారు.

కేంద్ర బృందం తనిఖీ



పీడియాట్రిక్ హెచ్ఓడీ విజయానందబాబుతో చర్చిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

కర్నూలు(హాస్పిటల్): స్టాప్ డయేరియా కార్య క్రమం నిర్వహణపై కేంద్ర బృందం మంగళవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఎస్ఎన్‌సీయూ, ఎన్ఆర్‌సీ, ఐపీ, ఓపీ విభాగాలను తనిఖీ చేసింది. బృంద సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కన్సల్టెంట్లు డాక్టర్ విశాల్, డాక్టర్ విజయ్‌కుమార్ ఆయా విభాగాలను సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. అనంతరం వారు గార్గేయపురం పరిధిలోని ఒక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పంచాయతీ కార్యాలయం, మంచినీటి ట్యాంకులను తనిఖీ చేసి స్టాప్ డయేరియా కార్యక్రమం అవగాహన కార్యక్రమాల అమలును పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎల్.భాస్కర్, పీడియాట్రిక్ హెచ్ఓడీ డాక్టర్ విజయానందబాబు, డీఎస్ఓ డాక్టర్ నాగప్రసాద్‌బాబు, డాక్టర్ జయలక్ష్మి, ఎస్ఓ హేమసుందరం పాల్గొన్నారు.

పెద్దాసుపత్రికి దారి మారింది



మూసివేసిన పెద్దాసుపత్రి ప్రధాన ద్వారం



అవుట్ గేటులోనే రాకపోకలు సాగిస్తున్న దృశ్యం

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోకి వెళ్లేందుకు దారి మారింది. కొన్ని దశాబ్దాలుగా రాకపోకలు కొనసాగిన ప్రధాన ప్రవేశ ద్వారాన్ని కొన్నేళ్లుగా అధికారులు మూసివేశారు. దీని స్థానంలో గతంలో అవుట్ గేటుగా ఉన్న ద్వారాన్నే ఇన్, అవుట్ గేటుగా ఏర్పాటు చేశారు. దీనివల్ల ఆసుపత్రిలోకి వచ్చేందుకు, బయటకు వెళ్లేందుకు వాహనాలు ఎదురెదురుగా రావడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మరోవైపు ప్రధాన ద్వారం మూసివేయడంతో ఆసుపత్రిలోకి చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో ట్రాఫిక్ ఇబ్బందుల పేరుతో దీనిని మూసివేశారు. మూసిన ద్వారం వద్ద మురికికూపంగా మారింది. అదే ప్రాంతంలో పండ్ల వ్యాపారులు తిష్టవేశారు. ద్వారం వద్ద చిరువ్యాపారులు హోటళ్లు, తినుబండారాల దుకాణాలు నిర్వహిస్తుండటంతో ఆ ప్రాంతం దుర్గంధంగా మారింది. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి అధికారులతో చర్చించి ప్రధాన ద్వారం తెరిచేలా ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రధాన ద్వారం వద్ద రద్దీ సమయంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసులను నియమించాలని సూచిస్తున్నారు.

– కర్నూలు (హాస్పిటల్)